www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 82 | సోమవారం | 2 సెప్టెంబర్ 2024



# రెడ్ అలర్ట్

## తెలంగాణకు అతి భారీ వర్షాలు

### నేడు విద్యాసంస్థలకు సెలవు

**ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి**

**లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరాలని అధికారుల సూచన**

2 లో..

హైదరాబాద్, ప్రజానావ:

బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు దంచి కొడుతున్నాయి. ఏపీతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా భారీ వర్షాలు పడుతున్నాయి.దీంతో వాతావరణ శాఖ తెలంగాణకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. విద్యాసంస్థలకు సెలవు కూడా ప్రకటించారు. అటు హైదారాబాద్ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ అయ్యాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కాస్తా వాయుగుండమై తీరం దాటనుంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో 29 సెంచీమీటర్ల వర్షపాతం నమోదైంది. మధిరలో 20 సెంటీమీటర్లు, మహబూబాబాద్‌లో 16.9 సెంటీమీటర్లు, నెక్కొండలో 25.9 సెంటీమీటర్ల వర్షపాతం కురిసింది.



### భారీ వర్షాలపై సీఎం రేవంత్ రెడ్డి అలెర్ట్..

**ప్రజలకు విజ్ఞప్తి, అధికారులకు కీలక ఆదేశాలు**

హైదరాబాద్, ప్రజానావ :

తెలంగాణలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. మరోవైపు.. సీఎస్, డీజీపీ, మున్సిపల్, కరెంట్, పంచాయతీ రాజ్,

మిగతా 2 లో



### నేడు తెలంగాణలో విద్యా సంస్థలకు సెలవు

- సిఎస్ శాంతి కుమారి
- భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సెలవు ప్రకటించిన ప్రభుత్వం

2 లో..





## నాగార్జునసాగర్ 26 గేట్లు ఎత్తివేత

- ఎగువ నుండి ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉండడంతో గేట్లు లేపిన అధికారులు
- భారీ వర్షం లోను పర్యాటకుల తాకిడి ఎక్కువైంది

నల్లగొండ, ప్రజానావ :

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ జలాశయానికి రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండుకుండలా తలపిస్తుండడంతో అక్కడి ప్రాజెక్టు అన్ని గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయానికి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590.00 అడుగులు కాగా ప్రస్తుతం 588.90 అడుగులకు చేరింది. దీనితో సాగర్ డ్యామ్ అధికారులు అప్రమత్తమై సాగర్ 26 క్రస్టుగేట్లు 14 గేట్లు 10 అడుగులమేర, 12 గేట్లు 15 అడుగుల మేర ఎత్తి 5,00,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 2019 లో సాగర్ జలాశయానికి 7,50,000 క్యూసెక్కుల గరిష్ట స్థాయిలో వరద నీరురాగా, 5 సంవత్సరాల తరువాత ఇప్పుడు 2024 లో 5,00,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది.

మిగతా 2 లో

Page-2_Layout 1 02-09-2024 10:32 Page 1



## భారీ వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి అలెర్ట్

(మొదటిపేజీ తరువాయి)

హైడ్రా, ఇరిగేషన్ అధికారులు కూడా పాల్గొనడం జరిగింది. 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని టెలి కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ ఆదేశించారు. జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు 24 గంటలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని రేవంత్ ఆదేశాలు జారీచేశారు.

**అధికారులకు సెలవుల్లేవ్...**

అధికారులు ఎవరూ సెలవులు పెట్టొద్దని.. ఒకవేళ సెలవులు పెట్టిన వారుంటే వెంటనే రద్దు చేసుకొని వెంటనే పనుల్లో నిమగ్నం కావాలని సీఎం రేవంత్ ఆదేశించారు. అత్యవసర విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సీఎంఓ కార్యాలయానికి పంపాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యంగా.. వరద ఎఫెక్ట్ ఉన్న ఏరియాల్లో తక్షణ సహాయం కోసం చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అత్యవసర పని ఉంటే తప్ప ప్రజలు బయటికి రావొద్దని ప్రజలకు రేవంత్ విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏ అవసరం ఉన్నా.. అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్థానికంగా ఉంటూ సహాయక కార్యక్రమాలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం జరిగింది. మరోవైపు.. 24 గంటలు అలెర్ట్‌గా ఉంటూ సహాయ కార్యక్రమాల్లో భాగం కావాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

**ఎటు చూసినా వర్షమే...**

తెలంగాణపై మబ్బు దుప్పటి కమ్ముకుంది.. శనివారం పొద్దున మొదలైన వర్షం ఆదివారం మధ్యాహ్నం కావస్తున్నా ఆగలేదు! బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో కొన్నిచోట్ల జల్లులుగా.. ఇంకొన్ని చోట్ల భారీగా.. మరికొన్ని చోట్ల అతిభారీగా వర్షం పడింది. రాజధాని హైదరాబాద్ సహా పలుచోట్ల జనజీవనం స్తంభించింది. పట్టణాలు, నగరాల్లో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు జలమయమై ఇళ్లలోకి వరద పోటెత్తింది. పల్లెల్లో వరి పొలాలు, పత్తి, మొక్కజొన్న, కంది చేలు నీటమునిగాయి. రైతులు, వ్యవసాయ కూలీలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఇప్పటికే నిండిన చెరువులు, కుంటలు అలుగు పోస్తుంటే.. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా చాలాచోట్ల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతికి రోడ్లు దెబ్బతిన్నాయి. అక్కడక్కడా పాత ఇళ్లు కూలిపోయాయి. వర్షాల కారణంగా జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. ఒకరు గాయపడ్డారు. మరొకరు వరద నీటిలో గల్లంతయ్యారు

## నేడు తెలంగాణలో విద్యా సంస్థలకు సెలవు

- సిఎస్ శాంతి కుమారి
- భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సెలవు ప్రకటించిన ప్రభుత్వం

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, అన్ని విద్యాసంస్థలు సెలవు ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర సిఎస్ శాంతి కుమారి ఆదేశా లు జారీ చేశారు. అన్ని జిల్లాల జిల్లా విద్యాశాఖ అధికారులకు సమాచారం అందించారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుండటంతో రాష్ట్రంలో జనజీవనం స్తంభించిపోయింది. పలు ప్రాంతాలు జలదిగ్బంధం కాగా.. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. రాష్ట్రంలో వర్షం భీభత్సం సృష్టిస్తోన్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలన్నింటీకి నేడు (సోమవారం) సెలవు ప్రకటించింది. ప్రభుత్వ ఆదేశాలను అన్ని విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన విద్యాసంస్థలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. అన్ని ప్రభుత్వ విభాగాలకు సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో సహాయక చర్యలకు ఆటంకాలు ఏర్పడకుండా అన్ని గవర్నమెంట్ డిపార్ట్మెంట్‌లకు సెలవులు క్యాన్సిల్ చేసినట్లు పేర్కొన్నారు. భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని.. వరదలపై పరిస్థితిని సంబంధిత అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం హెలికాప్టర్ల కావాలని నేవీకి రిక్వెస్ట్ చేశామని తెలిపారు. ప్రజలు అత్యవరసరమైతేనే బయటకు రావాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని హైవేలు, రహదారులపై వాగులు పొంగి పొర్లుతున్నాయని.. ప్రమాదకరమైన రోడ్లపై వెహికల్స్‌ను అనుమతించవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ప్రజా ప్రతినిధులు సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉందని.. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## తిరుమలలో భక్తులకు కోరినన్ని లడ్డూలు అందజేస్తాం

- టీటీడీ ఈవో శ్యామలారావు వెల్లడి
- భక్తులు వదంతులను నమ్మవద్దు
- ప్రతిరోజు 3.5 లక్షల లడ్డూలను భక్తులకు అందచేస్తున్నామని వెల్లడి

**తిరుపతి, ప్రజానావ :** తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి తగినన్ని లడ్డూలు అందిస్తామని టీటీడీ ఈవో జె శ్యామల రావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఆదివారం ఈవో, అదనపు సీహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్ఓ శ్రీధర్‌తో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ... తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత లడ్డూతో పాటు రూ.50 లకు భక్తులు కోరినన్ని లడ్డూలు అందించడమే లక్ష్యమన్నారు. స్వామివారిని దర్శించుకోకుండా లడ్డూల కోసం నేరుగా లడ్డూ కౌంటర్లకు వెళ్లే భక్తులకు ఆధార్‌కార్డు ద్వారా రోజువారి రెండు లడ్డూలు ఇవ్వనున్నట్లు తెలిపారు. టీటీడీ ప్రతిరోజు 3.5 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయిస్తున్నదని, ఇందులో 2.5 లక్షల లడ్డూలు మాత్రమే భక్తులకు చేరుతున్నాయని, మిగిలిన లక్ష లడ్డూలు దర్శనం టోకెన్లు లేనివారు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. కొందరు దళారులు లడ్డూలను భారీ మొత్తంలో కొనుగోలు చేసి బయట ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు టీటీడీ విచారణలో తెలిసిందన్నారు. అదేవిధంగా బయట పట్టణ ప్రాంతాల్లో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాల్లో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు పంచుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాలు, సమాచార కేంద్రాల్లోనూ శ్రీవారి లడ్డూ ప్రసాదాలను టీటీడీ విక్రయిస్తోందన్నారు. తిరుమలతో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న శ్రీవారి భక్తులకు లడ్డూ ప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా భక్తులు దళారుల బారిన పడకుండా ఉండడానికి వీలవుతుందన్నారు. తిరుమల లడ్డూ కౌంటర్లలో విధులు నిర్వహించే కార్పొరేషన్ సిబ్బంది భారీ సంఖ్యలో లడ్డూలు విక్రయించినట్లు టీటీడీ విచారణలో గుర్తించామన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం ద్వారా టీటీడీ ఐటి వ్యవస్థ సహకారంతో గత 3 రోజులుగా భక్తుల ఆధార్ కార్డు నమోదుతో విక్రయిస్తున్న లడ్డూలు ఎవరికి ఇస్తున్నారు. దర్శనం చేసుకొని వారు ఎన్ని లడ్డూలు తీసుకొంటున్నారు. తదితర విషయాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే సీవీఎస్ఓ, జిల్లా ఎస్పీతో సంప్రదించి లడ్డూ దళారులను గుర్తించినట్లు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి.. లడ్డూ ప్రసాదాల విక్రయంపై వస్తున్న వదంతులను నమ్మొద్దని ఈవో విజ్ఞప్తి చేశారు.



## రెడ్ అలర్ట్

(మొదటిపేజీ తరువాయి)

అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, గద్వాల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షా లు పడవచ్చు. ఇక కొమురం భీమ్, ములుసు భద్రాద్రి, వరంగల్, ఖమ్మం, హనుమకొండ, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయిం ది. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు పడనున్నాయి. ఇక రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్ గిరి, మెదక్ జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ అయిం ది. ఈ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడనున్నాయి. తెలంగాణలో మరో రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు పొంచి ఉండటంతో ప్రభు త్వం అప్రమత్తమైంది. హైదరాబాద్ సహా తెలంగాణలో పలు జిల్లాల్లో విద్యా సంస్థలకు సోమవారం సెలవు ప్రకటించారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచిస్తున్నారు. మరోవైపు రాత్రి నుంచి హైదరాబాద్ నగరంలో మోస్తరు నుంచి భారీ వర్షం నమోదవుతోంది.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో భారీ వర్షాల వల్ల ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ యంత్రాంగాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అప్రమత్తం చేశారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**11 జిల్లాల్లో రెడ్ అలెర్ట్..**

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో భారీ వర్షాల వల్ల ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ యంత్రాంగాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అప్రమత్తం చేశారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో11 జిల్లాలల్లో రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. తెగిపోయేందుకు అవకాశం ఉన్న చెరువులు, కుంటలకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిరంతరం అధికారులతో టెలిఫోన్‌లో మాట్లాడుతూ చేపట్టాల్సిన సహయకచర్యలపై సూచనలు చేస్తున్నారు. ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో జిల్లాల వారీగా టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశామని, ప్రజలు ఏ అవసరం ఉన్నా కాల్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నల్గొండ, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, జనగామ, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, మహబూబాబాద్ వంటి 11 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఆయా జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు ఉదయం 4 గంటల నుంచే వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ శాఖ క్షేత్రస్థాయి అధికారులతో మంత్రి నిరంతరం సమీక్షస్తున్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎలాంటి పరిస్థితుల్లోనైన ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. అంతే కాదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని చెప్పిన మంత్రి.. హైడ్రాతో గొలుసుకట్టు చెరువులను పునరుద్దరణ చేస్తున్నామని.. వచ్చే ఏడాది నుంచి హైదరాబాద్ కు వరద ముంపు ఉండదని.. అయన చెప్పారు. ఇక నల్గొండ జిల్లాలో గత 24 గంటలుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు.. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజలను కోరారు. జిల్లాల్లో గ్రామాల వారీగా కురుస్తున్న వర్షాపాతం.. జిల్లాలోని తాజా వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు కలెక్టర్ తో సమాచారం తెప్పించుకుంటున్న మంత్రి.. కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులకు నిరంతరం సూచనలు చేస్తున్నారు. వర్షం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్కరు విధులకు గైర్హాజరు కాకుండా చూసుకోవాలని కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు వచ్చే ప్రాంతాలను గుర్తించడంతో పాటు.. విద్యుత్ సరఫరా విషయంలో తగు జాగ్రత్తలు తీసకోవాలని, స్తంభాలకు విద్యుత్ సరఫరా జరగకుండా ఎలక్ట్రిటీ శాఖ అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది వీధివీధిలో అలెర్ట్‌గా ఉండి మ్యాన్ హెూల్స్ అడ్డంకులను తొలగించి వర్షపునీరు వెళ్లేలా చూడాలని చెప్పారు. కూలిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలను తక్షణం ఖాళీ చేయించాలని.. ఎంతమంది ప్రజలు వచ్చినా ఇబ్బందులు రాకుండా ఉండేలా పునరావాసా కేంద్రాన్ని తక్షణం అందుబాటులోకి తేవాలని మంత్రి కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఇవే కాకుండా.. గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టడంతోపాటు, అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ లను చేపట్టాలని తెలిపారు. అంతేకాదు, వైద్య బృందాలను అప్రమత్తం చేయాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగు మందులను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అత్యవసరం అయితే తప్పా ఇళ్లు విడిచి బయటకు రారాదని.. ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఉంటే ప్రభుత్వ కంట్రోల్ రూం ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, ట్రాన్స్ కో, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్, పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులంతా అందుబాటులో ఉంటూ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేసే విధంగా సిబ్బంది 3 షిఫ్టులుగా ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. నల్గొండ ప్రజలకు ఏదైన తక్షణ సహాయం అవసరంఉంటే.. 1800 4251 442 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ప్రాణహాని, ఆస్తి నష్టం జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని.. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా కల్పించారు..

## నాగార్జునసాగర్ 26 గేట్లు ఎత్తివేత

(మొదటిపేజీ తరువాయి)

గంట, గంటకు వరద ఉధృతి పెరుగుతుండడంతో డ్యామ్ అధికారులు గేట్లను అడుగులు పెంచుతూ, సాగర్ జలాశయం నుండి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాంత రైతులను, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. సాగర్ దిగువ ప్రాంతంలోని మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని రెవెన్యూశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా భద్రత చర్యలు చేపడుతూ స్థానిక అధికారులను 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీచేశారు. అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బంది ఉన్న 100 కు సమాచారం ఇవ్వాలని జిల్లాఎస్పీ వెల్లడించారు.



ప్రజానావ || హైదరాబాద్ సోమవారం, సెప్టెంబర్ 2, 2024 || www.prajanaava.in





# వరద బాధితులకు అండగా ఉంటాం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రజానావ :** వేములవాడ నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందుల పాలవుతుండగా, ప్రభుత్వ విప్ ఆది శీనన్న స్వయంగా సహాయక కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు అండగా నిలిచారు. జోరు వానలోనూ ఆది శీనన్న గ్రామాలను పర్యటిస్తూ, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఎక్కడైనా ఏదైనా సమస్య వినిపిస్తే, తన ప్రజల కోసం వెంటనే స్పందించే నాయకుడిగా పేరుగాంచిన ఆది శీనన్న, ఈ సారి కూడా ప్రజల మదిలో నమ్మకం పొందిన మొదటి వ్యక్తిగా నిలిచారు. ఈ నేపథ్యంలో, ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, ఆది శీనన్న ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శించి, నష్టపోయిన వారిని పరామర్శించారు. వేములవాడ నియోజకవర్గంలో వరదల కారణంగా ధ్వంసమైన ఇండ్లకు తక్షణ సహాయం అందించాలని ఆయన అధికారులు సూచించారు. ముఖ్యంగా, రాబోయే రోజుల్లో ఇందిరమ్మ పథకం కింద కొత్త ఇండ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల కష్టాల్లో ప్రభుత్వాన్ని ముందుండి నడిపించేవారు ఇదిగో ఇలానే ఉండాలి అన్న అభిప్రాయంతో ప్రజలు ఆయనకు జేజేలు కొడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలన్నీ ప్రజల కష్టకాలంలో కనబడకపోతే, ఆది శీనన్న మాత్రం నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టాలను తీరుస్తున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఆయన చేపట్టిన చర్యలు ప్రజల హృదయాల్లో మరింత స్థానం సంపాదించాయి. ప్రజలకు ఆది శీనన్న అందిస్తున్న ఈ భరోసా, నియోజకవర్గ ప్రజలు మరవలేనిది.











వర్షాల నేపథ్యంలో వరద ప్రభావిత బాధితుల కోసం వేములవాడ పట్టణంలోని హరిహర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించి ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్.

– వేములవాడ, ప్రజానావ



# వరద ప్రవహిస్తున్న రోడ్లపై ప్రయాణాలు చేయవద్దు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- రాకపోకలు జరగకుండా రోడ్ల వద్ద వాచర్‌లు నియామకం
- కోనరావుపేట, చందుర్తి మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**కోనరావుపేట, చందుర్తి, ప్రజానావ :** వరద నీరు ప్రవహిస్తున్న రోడ్లపై ప్రయాణికులు రాకపోకలు సాగించవద్దని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఆదివారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి నుండి మరిమడ్ల అలాగే నిజామాబాద్ నుండి మామిడిపెల్లి, చందుర్తి మండలం మూడపల్లి, మల్యాల గ్రామాల్లో రహదారుల మీద ప్రవహిస్తున్న వాగులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా వాగులు ప్రవహిస్తున్న రహదారిపై ప్రయాణికులు రాకపోకలు సాగించకుండా చూడాలని అన్నారు. ఆయా వాగుల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి వాచర్ ను నియమించామని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి వాచర్ గా వ్యవహరిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని సిబ్బందికి సూచించారు. స్థానిక అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జిల్లా పరిధిలోని ప్రయాణికులు రోడ్లపై ప్రవహిస్తున్న వాగులు దాటడానికి ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని అన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయితీ, మున్సిపల్ విభాగాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమస్యలు ఉంటే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 93986 84240 కు ఫోన్ చేసి సంప్రదించాలని, అన్ని మండల కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని కలెక్టర్ వెల్లడించారు. పర్యటనలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, కోనరావుపేట తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.




## జగన్‌మోహన్‌రావుకు ప్రతిష్ఠాత్మక పురస్కారం

**హైదరాబాద్, ప్రజానావ :** హైదరాబాద్ క్రికెట్ అసోసియే షన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావుకు స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఢిల్లీకి చెందిన ఈ సంస్థ ప్రతి ఏడాది క్రీడారంగంలోని ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేసి, సన్మానిస్తుంది. తాజాగా న్యూఢిల్లీలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో ఈ ఏడాదికి గాను ఉత్తమ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేటర్‌గా జగన్‌మోహన్‌రావుకు స్పోర్ట్స్ ఇండియా ఫౌండేషన్ పురస్కారం ప్రదానం చేసింది. హ్యాండ్‌బాల్, క్రికెట్‌తో పాటు వివిధ క్రీడాంశాలకు చెందిన క్రీడాకారులకు జగన్‌మోహన్ రావు వ్యక్తిగతంగా అందిస్తున్న ప్రోత్సాహం, క్రీడా రంగ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారాన్ని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు.

# గలగల పారుతున్న కాలువలు..

## నిండుకుండలా చెరువులు

**పలుచోట్ల లో లెవెల్ బ్రిడ్జిలపై నీరు ప్రవహిస్తుండడంతో వేములవాడ కోరుట్ల ప్రధాన దారిపై రాకపోకల అంతరాయం**



**చందుర్తి ప్రజానావ :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు చందుర్తి మండలం లోని అన్ని గ్రామాలలో చెరువులన్నీ జలకలను సంతరించుకున్నాయి. పలు గ్రామాల్లో కాల్వల గుండ నీరు భారీగా ప్రవహించడంతో రాకపోక లకు అంతరాయం కలిగింది. ఇప్పటికైనా హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించాలని వాహనదారులు ప్రజలు కోరుకు తున్నారు. చంద్రుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఏనుగుల అనిల్ కు చెందిన ఇంటి ప్రహరీ కూడా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఒక్కసారిగా కుప్పకూలిం ది. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని అధికారులు సూచిస్తున్నారు. మండల కేంద్రంలో అధికారులు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు కంట్రోల్ నెంబర్:9866920083 ని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

విలేకరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న ప్రజానావ తెలుగు దినపత్రికలో
పని చేయుటకు జర్నలిస్టులకు ఆహ్వానం.. జర్నలిస్టుగా రాణించాలనే తపన..
వార్తా సేకరణలో నేర్పరితనం ఉన్న వారికి సదావకాశం..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో
ఈ కింది మండలాలకు విలేకరులు కావలెను

1. సిరిసిల్ల ఆర్‌సి ఇన్‌చార్జి
2. సిరిసిల్ల టౌన్/రూరల్
3. వేములవాడ ఆర్‌సి ఇన్‌చార్జి
4. వేములవాడ టౌన్
5. వేములవాడ రూరల్
6. తంగళ్లపల్లి
7. ఎల్లారెడ్డిపేట
8. ముస్తాబాద్
9. వీర్నపల్లి
10. గంభీరావుపేట
11. ఇల్లంతకుంట
12. కోనరావుపేట
13. రుద్రంగి
14. బోయినపల్లి

9676667020, 8688523585

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657